# సమస్యల పరిష్కారానికోసం ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ డిసెంబర్ 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోనీ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి పిర్యాదులు స్వీకరించారు. ఈ రోజు మొత్తం 64 పిర్యాదులు స్వీకరించారు. అందులో భూ భారతి 21,ఇందిరమ్మ ఇండ్లు 11, పెన్షన్ 12,ఇతర 20 దరఖాస్తులు సమర్పించారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తులు దృశ్య రబీ పంటకు సాగు జలాల అందించలేము

**- ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు**



సింగూరు పాజెక్టు యొక్క మరమ్మత్తుల ద ృశ్య ఘనపూర్ ఆనకట్టు వనదుర్గ ప్రాజెక్టు రబీ 2025-26 ఆయకట్టుకు సంభందించి సాగునీరు విడు దల చేయబడదని ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వనదుర్గ ప్రాజెక్టు పరిదిలో గల కుల్చారం, మెదక్, హవేళీ ఘనపూర్ మరియు పాపన్నపేట్ మం దలాలలోని ఆయకట్టు పరిధిలో గల రైతులు గమనించి సహకరించ గలరని ఆయన ప్రజలను కోరారు

# సర్ధన రేషన్ డీలర్ వెంకట్ మృతి బాధాకరం

**- నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మాదేవేందర్ రెడ్డి.**



**హవేలి ఘనపూర్ మండలం డిసెంబర్ 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి మెదక్ జిల్లా** హవెలిఘనపూర్ మండలం సర్ధన గ్రామ మాజీ సర్పంచ్ కవిత భర్త రేషన్ డీలర్ వెంకట్ (పెన్సిల్ ) ఆదివారం అనారోగ్యంతో మ ృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి సోమవారం సర్ధన గ్రామానికి చేరుకొని వెంకట్ మ ృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వెంకట్ భర్త కవితను పరామర్శించి ఓదార్చారు. మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతుని ప్రార్థించారు.అనారోగ్యంతో వెంకట్ మ ృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.ఈ సందర్భంగా రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారు.వీరి వెంట గ్రామ సర్పంచ్ వినోద సతీష్,మాజీ వైస్ ఎంపీపీ రాధా కిషన్ యాదవ్,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాపు కిషన్,వార్డ్ మెంబర్ రమేష్, హవెలిఘనపూర్ సర్పంచ్ మ్యాకల. సాయిలు,నాయకులు సతీష్ రావు రాజేశ్వరరావు, లక్ష్మణ్, సంతప్ప, భువనేశ్వర్,రంజిత్ యాదవ్, దుర్గేష్,శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు

# మెదక్ జిల్లా పరిధిలో చైనా మంజా పూర్తిగా నిషేధం

**సంక్రాంతి నేపథ్యంలో చైనా మంజాపై ప్రత్యేక తనిఖీలు**
**నిబంధనలకు విరుద్ధంగా విక్రయించినా, వినియోగించినా కఠిన చట్టపరమైన చర్యలు**
**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు,**
**మెదక్ డిసెంబర్ 29 మెదక్ టుడే న్యూస్**




**ప్రతినిధి**మెదక్ జిల్లా పరిధిలో చైనా మంజాను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చైనా మంజాపై నిషేధం విధించిన నేపథ్యంలో, నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవిం చినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాబోయే సంక్రాంతి పండుగను ద ృష్టిలో ఉంచుకుని, జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు సీసీఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేస్తారని తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగించడంతో పాటు, సాధారణ ప్రజలు, వాహనదారులు మరియు పక్షులకు ప్రాణాపాయం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు.చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో గతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు సైతం తీవ్రంగా గాయపడిన ఘటనలు ఉన్నాయని తెలిపారు. ఈ కారణాల వల్లనే చైనా మంజాపై పూర్తిస్థాయి నిషేధం విధించబడిందని జిల్లా ఎస్పీ వివరించారు.చైనా మంజా విక్రయాలు, వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టం %1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా, ఎవరికీ హాని కలగని సాధారణ దారాలతో గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా చైనా మంజా విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**- అక్రమ ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు.**






**మెదక్ డిసెంబర్ 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి , ఇంజనీరింగ్,పోలీస్,ఫారెస్ట్, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా ఇసుక కొనుగోలు నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు.ప్రభుత్వ నిర్మాణాల కోసం అవసరమైన ఇసుకను సాండ్ బజార్లో నిలవ చేస్తాం అన్నారు.ఇప్పటికే నర్సాపురంలో సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని, మెదక్ లో తొందరలో ప్రారంభించుకోబోతున్నామని ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణాకు తావు లేకుండా, యంత్రాలు ఉపయోగించి సాండ్ ను రవాణా చేసిన ఎడల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఎక్కడైతే ఇసుక అవసరం ఉంటుందో టీజీఎండిసి ద్వారా ద్వారానే కొనుగోలు చేయాలన్నారు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఒక ఫార్మాట్ అందించడం జరిగిందని, ఇసుక అవసరాలను అందులో పొందుపరిచి అందజేయాలన్నారు .ఇలా చేయడం ద్వారా సాండ్ బజార్లో వారికి అవసరం అవసరానికి తగ్గట్టుగా ఇసుక అందుబాటులో ఉంచుతామన్నారు, ఇల్లీగల్ మైనింగ్ ఎక్కడ జరగకూడదాని, మైనింగ్ జరుగుతున్నట్లు ఇనార్మేషన్ ఉంటే తెలపండి చట్టాలకు అనుగుణంగాతక్షణం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .ఇల్లీగల్ సాండ్ మైనింగ్ ల ఏరియాలలో సీసీటీవీ ల కెమెరా ల ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు వాటిని ఆధారాలుగా చేసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు.ఫారెస్ట్ ల్యాండ్ నుంచి ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం ఉందన్నారు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తనిఖీలు నిర్వహించి అటువంటి వారికి చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సాండ్ బజార్ ఆన్లైన్ ద్వారా అందుబాటులో ఉందని తప్పనిసరిగా అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకో వాలన్నారు.ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం జరిగిందని ఆ ప్రాంతాలలో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్యడిఆర్ఓ భుజంగరావు, ఆర్డిఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓశ్రీనివాసరావు,ఈడి మైన్స్ సంజయ్ కుమార్, డీఎస్పీపీ ప్రసన్నకుమార్, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ పోలీస్, పోలీస్,అధికారులు పాల్గొన్నారు.

# ఆర్.టి.ఐసమాచార హక్కు చట్టం 2005, ద్వారా పౌరులకు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారం పొందే హక్కును కలిగిందని. తద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని డి ఆర్ ఓ భుజంగరావు అన్నారు.

**మెదక్ డిసెంబర్ 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ శాఖల అధికారులకు కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం ఆర్టిఐచట్టం మీద అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ భుజంగ రావు మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులకు ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన తప్పనిసర అని పేర్కొన్నారు .ప్రజలు అడిగే సమాచారాన్ని సరైన సమయంలో, ఖచ్చితత్వంతో అందించాలీ అంటే చట్టం లో ఉన్న అన్ని అంశాలు క్షుణ?ం గా తెలిసి ఉండాలన్నారుప్రతి కార్యాలయంలో పబ్లిక్ ఇనార్మేషన్ ఆఫీసర్ పి ఐ ఓ అప్పీలేట్ అథారిటీలు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలన్నారు చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు




అధికారులు తీసుకోవలిసిన చర్యల పైన, చట్టం లోని నిబంధనలను అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో



అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉంది కలెక్టర్ రాహుల్ రాజ్

**- జిల్లాలో రైతుల అవసరానికి తగ్గట్టుగా యూరియా పంపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కలెక్టర్**
**- జిల్లా కేంద్రంలోని గ్రోమోర్ కేంద్రాన్ని , మీ సేవా కేంద్రాన్ని పరిశీలించారు.**
**- జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.**





**మెదక్ డిసెంబర్ 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** కలెక్టరేట్ కార్యాలయం నుంచి యూరియా నిల్వ లపై జిల్లాలో యూరియా నిల్వలు గురించి కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు జిల్లాకు 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ఇప్పటికే 12,673 యూరియా జిల్లాకు వచ్చి ఉందన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ,జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు మెదక్ జిల్లాకు అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు రబీ సీజన్ కిగాను 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ముందస్తు చర్యల్లో భాగంగా 28 డిసెంబర్ నాటికి 12,673 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరుకుందని తెలిపారు ఇప్పటివరకు జిల్లాలో అక్టోబర్ నెల నుండి 28 డిసెంబర్ వరకు 7,3 43 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరగగా ఇంకా జిల్లాలో 5,330 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు

# మహిళా ఉపాధ్యాయుల సన్మానించే కార్యక్రమానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును ఆహ్వానించిన జిల్లా బీసీ సంఘం





**మెదక్ డిసెంబర్ 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** జనవరి 3 శనివారం 11గంటలకు భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలేగారి 195వ జయంతి సందర్భంగా టీఎన్జీవో భవన్ మెదక్ లో జరిగే మహిళా ఉపాధ్యాయురాళ్ల సన్మాన కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే డా,మైనం పల్లి రోహిత్ రావు ని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మదనపల్లి హనుమంతరావును విశిష్ట అతిగా బీసీ సంక్షేమ సంఘం తరపున ఆహ్వానించడం జరిగిందిఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నోముల శ్రీకాంత్, ఆర్ టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ బీసీ అధ్యక్షులు శంకర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గంగారాం,స్టేట్ మహిళా ఆర్గనై జర్ సుజాత, స్వరూప,అనిల్,బీసీ రాము, స్వామి పాల్గొన్నారు

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...
మంగళవారం, 30 డిసెంబర్ 2025

# డిప్రెషన్?లోకి వెళ్తున్న యువత - ఒక్క ఫోన్ కాల్ తో అంతా సెట్




**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా భావోద్వేగ మద్దతుకు డిమాండ్ పెరుగుతోంది. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఆరోగ్య సమస్యలను 2025 సంవత్సరంలో ఈ ధోరణి స్పష్టంగా చూపించింది. ఏడాది పొడవునా ఆర్థిక ఇబ్బందులు, సంబంధాల సమస్యలు, చదువుపై ఒత్తిడి, ఉద్యోగ భారం, గుర్తింపు సంక్షోభం, సామాజిక ముద్ర వంటి అంశాలతో బాధపడుతున్నవారి నుంచి హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న ప్రముఖ మానసిక ఆరోగ్య అవగాహన, ఆత్మహత్య నివారణ హెల్ప్‌లైన్ 1లైఫ్ (%షుషు.1శ్రీఅటవ.శీతీస్త్ర.అఅ --% 7893078930)కు నిరంతరంగా, భారీగా కాల్స్ వచ్చాయి. మానసిక ఆరోగ్య సేవలపై అవగాహన పెరగడంతో పాటు భావోద్వేగ సమస్యల తీవ్రత, సంక్లిష్టత కూడా పెరిగినట్టు స్పష్టం చేసింది. ఈ సంవత్సరం జనవరి నుంచి డిసెంబర్ మధ్య వరకు 1లైఫ్‌కు మొత్తం 38,437 ఫోన్? కాల్స్ వచ్చాయి. ఈ సంఖ్య అవసరం ఎంత పెద్దదో తెలియజేయడమే కాకుండా, సాధారణ బాధలు సంక్షోభం స్థాయికి చేరకముందే వాటిని అడ్డుకునే విషయంలో అనుభూతితో వినడం, టైం స్పందించడం ఎంత కీలకమో స్పష్టం చేసింది. "ప్రతి ఫోన్ కాల్ వెనుక బాధ, అయోమయం, ఒంటరితనం కథలుంటాయి. ఆ బాధను ఇతరులతో పంచుకోవడానికి చాలామందికి భద్రత అనిపించదు. మేము చూస్తున్నది సంఖ్యల పెరుగుదల కాదు, బాధ తీవ్రత పెరుగుదల. చాలామంది కాలర్లు సమయం, సహనం, తమ భావాలకు విలువ ఉందన్న భరోసా కోరుతున్నారు. సంక్షోభ తరుణం దాటిన తరువాత కూడా మద్దతు ఉంటుందన్న నమ్మకాన్ని వారు ఆశిస్తున్నారు" – రెబెక్కా మారియా, 1లైఫ్ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్1లైఫ్‌కు వచ్చిన ఫోన్? కాల్స్ స్వరూపం కాలర్ల సవాళ్ల విస్తృతి, లోతును తెలియజేస్తోంది. ఆర్థిక ఒత్తిడి, సంబంధాలు చెడిపోవడం, పరీక్షల ఒత్తిడి, చదువు, ఉద్యోగ సమస్యలు, ర్యాగింగ్, వ్యాపార నష్టాలు తదితర కారణాలతో ఆత్మహత్య ఆలోచనలతో బాధపడుతున్నవారి నుంచి భారీగా కాల్స్ వచ్చాయి. ఇటీవల అన్ని ప్రాంతాల నుంచి కూడా కాల్స్ పెరిగాయి"నేటి సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో ప్రజలకు ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. భావోద్వేగ సహాయానికి పెరుగుతున్న డిమాండ్ అదే విషయాన్ని తెలియజేస్తోంది. ఎవరికీ వినేవారు లేరన్న భావన రాకుండా చూడడానికే 1లైఫ్ పని చేస్తోంది. కాల్స్ సంఖ్య పెరుగుతుండటం దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్య అవగాహన, వాలంటీర్ శిక్షణ, అందుబాటులో ఉండే మద్దతు వ్యవస్థలపై మరింత పెట్టుబడి అవసరమని స్పష్టం చేస్తోంది"– టి.శ్రీకర్ రెడ్డి, 1లైఫ్ డైరెక్టర్ఇటీవలి పలు సంఘటనలు ఈ గణాంకాల వెనుక ఉన్న వాస్తవాలను బయటపెట్టాయి. బెంగళూరుకు చెందిన 27 సంవత్సరాల యువకుడు ఆన్‌లైన్ పెట్టుబడులు, స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో భారీగా నష్టపోయిన తరువాత 1లైఫ్‌ను సంప్రదించాడు. అతడు ఇంటిని, భార్య ఆభరణాలను తాకట్టు పెట్టాల్సి వచ్చింది. ఆ పరిస్థితి అతడిని తీవ్ర నిరాశకు, ఆత్మహత్య ఆలోచనలకు నెట్టింది. 1లైఫ్ సానుభూతితో వినడం ద్వారా అతడికి తన బాధను చెప్పుకొనే అవకాశం కల్పించింది. సహాయం అందుబాటులో ఉందన్న భావనను అతడిలో మళ్లీ తీసుకొచ్చింది.వివక్షను ఎదుర్కొంటున్నవారి నుంచి కూడా 1లైఫ్‌కు ఫోన్? కాల్స్ వస్తున్నాయి. పశ్చిమబెంగాల్‌కు చెందిన 23 సంవత్సరాల ట్రాన్స్‌జెండర్ సమాజ ధోరణి తనను ఒంటరిగా, నిరుత్సాహంగా మార్చిందని చెప్పారు. ఎంబీఏ పూర్తి చేసి ఐటీ రంగంలో పనిచేస్తున్నా, తరచూ అవహేళన, దూరం పెట్టడం ఎదురయ్యాయి. అవి మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపాయి. సంభాషణలో తీర్పు ఏమీ ఇవ్వకుండా ఆమె అనుభవాలను గుర్తించి అంగీకరించారు.ఈ సంవత్సర గణాంకాలు, అనుభవాలు దేశవ్యాప్తంగా వేలమందికి 1లైఫ్ కీలక జీవనాధారంగా నిలుస్తున్నట్టు స్పష్టం చేశాయి. అదే టైంలో పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనే సామర్థ్యాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అవి సూచించాయి. ఆర్థిక, సామాజిక, వృత్తి రంగాల్లో మానసిక ఆరోగ్య సవాళ్లు మరింత తీవ్రం అవుతున్న నేపథ్యంలో వాలంటీర్ల నియామకం, శిక్షణ, నిర్వహణ మద్దతుపై నిరంతర పెట్టుబడి అత్యవసరమని ఈ అనుభవాలు తెలియజేశాయి.

# సర్పంచి, ఉప సర్పంచిలకు హెచ్చరిక - ఇలా చేస్తే పదవులు ఊస్ట్!

**హైదరాబాద్:** తెలంగాణ పంచాయతీ పాలకవర్గంలో సర్పంచి, ఉప సర్పంచికి సంయుక్తంగా చెక్ పవర్ ఉంటుంది. పంచాయతీ అవసరాలు, అభివృద్ధికి ఖర్చు చేసే ప్రతి రూపాయికి ఇద్దరి ఆమోదం కచ్చితంగా ఉండాలి. ఐతే ఇద్దరి సంతకాల చుట్టూ జరిగే రాజకీయాలు, పొరపాట్లు ఒక్కోసారి వారిద్దరి పదవులకే ఎసరుపెడతాయి.గదు రూపంలో కాకుండా ఆన్‌లైన్ చెల్లింపులకే ప్రాధాన్యం : చెక్ పవర్ అనేది ప్రజాధనాన్ని రక్షించేందుకు ఇచ్చిన నమ్మకం. ప్రతి పైసా ఖర్చుకు గ్రామ సభ తీర్మానం కచ్చితంగా ఉండాలి. నగదు రూపంలో కాకుండా ఆన్‌లైన్ చెల్లింపులకే ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల వినియోగం వివరాలను ఎప్పుటికప్పుడు పంచాయతీ దస్త్రాల్లో నమోదు చేయాలి. ఇలా చేయటం వల్ల సర్పంచి, ఉప సర్పంచులు తమ పదవి కాలంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని రాజకీయ నిపుణులు అంటున్నారు.ఇలా చేస్తే సర్పంచి, ఉప సర్పంచి పదవులు ఊస్ట్పంచాయతీ నిధులను వ్యక్తి గత అవసరాలకు వాడినా, పనులు చేయకుండా బిల్లులు విత్ డ్రా చేసినా, అంచనాలకు మించి ఖర్చు చూపినా నేరం కింద పరిగణిస్తారు. విచారణలో నిధులు దుర్వినియోగమైనట్లు రుజువు ఐతే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచి, ఉప సర్పంచిలను పదవుల నుంచి తొలగించే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుంది.

సర్పంచి, ఉప సర్పంచి సంతకాలను పరస్పరం ఫోర్జరీ చేసినా, అధికారులను మభ్య పెట్టి నిధులు తీసుకున్నా క్రిమినల్ కేసులు నమోదు అవుతాయి. కేవలం పదవి పోవడమే కాకుండా జైలు శిక్ష పడే అవకాశం కూడా ఉంది.

గ్రామ సభ తీర్మానాలను అతిక్రమించి నిధులు వినియోగం చెక్కులపై సంతకాలు చేయడాన్ని అధికార దుర్వినియోగం కిందకే వస్తోంది.

సర్పంచి, ఉప సర్పంచిపై ఫిర్యాదులు అందినప్పుడు జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశిస్తారు. సరైన వివరణ ఇవ్వకపోయినా, లెక్కల్లో తేడాలు ఉన్నా, వారి చెక్ పవర్ రద్దు చేయటం లేదా పదవుల నుంచి తొలగించే అధికారం కలెక్టర్‌కు ఉంటుంది.ఎన్నో గ్రామాల్లో సర్పంచి, ఉప సర్పంచి మధ్య ఆధిపత్య పోరు నడుస్తుంటుంది. సర్పంచి చేసే పనులకు ఉప సర్పంచి సంతకం పెట్టకపోతే నిధులు నిలిచిపోతాయి. కొన్ని సార్లు సర్పంచి చేసే పనులు సక్రమంగా ఉన్నా రాజకీయ కారణాలతో ఉప సర్పంచి సంతకం పెట్టకుండా అభివృద్ధికి అడ్డుపడ్డారనుకుంటే, అలాంటప్పుడు ఉప సర్పంచి చెక్ పవర్‌ను రద్దు చేయటమే కాకుండా పదవి నుంచి తొలగించే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుంది.సర్పంచి ప్రధాన విధులు : –మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించిన రోజు నుంచి 5 సంవత్సరాల పాటు సర్పంచి పదవిలో ఉంటారు. గ్రామ పంచాయతీ మీటింగ్?లకు గ్రామ సభలకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు.

రెండు నెలలకు ఒకసారి పాలకవర్గ సమావేశం నిర్వహించాలి.సంవత్సరంలో జరిగే ఆరు మీటింగ్?ల్లో ప్రత్యేకంగా 2 సమావేశాల్లో వృద్ధులు, మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతిని చర్చించాలి.పంచాయతీ సభ్యుడు అనర్హతకు గురైతే జిల్లా పంచాయతీ అధికారికి సమాచారం ఇవ్వాలి.పంచాయతీ రికార్డుల తనిఖీ, అధికారుల నుంచి సమాచారం పొందాలి.

రైతన్నలకు అప్రమత్తం చేస్తూ ఏఏ భూముల్లో ఏఏ కాలంలో ఎలాంటి పంటలు సాగు చేయాలనే దానిపై అవగాహన కల్పించాలి.పంచాయతీ కార్యదర్శిపై పాలనాపరమైన నియంత్రణ ఉండాలి.

పాలకవర్గాల తీర్మానాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సమకూరే నిధులను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలి.ఆదాయ వనరులు పెంపు ఏర్పాట్లు చేయడం, వాణిజ్య సముదాయాలను నిర్మించి పంచాయతీ ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలి.

# ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ప్రముఖ సంఘసేవకుడు లీల గ్రూప్ అధినేత మోహన్ నాయక్






**మెదక్ జిల్లా నిజాంపేట మండలం డిసెంబర్ 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** నిజాంపేట మండలం తిప్పనగుల్ల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఉచిత హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తగు సూచనలు సలహాలు అందించి తగిన టాబ్లెట్స్ ఉచితంగా అందించారు మా గ్రామానికి వచ్చి మా ఆరోగ్య సమస్యలు తెలుసుకొని గోళీలు ఇచ్చినందుకు గ్రామస్తులు డాక్టర్ మోహన్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి గొప్ప నాయకుడే కావాలని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ ఉచిత హెల్త్ క్యాంప్ లో గ్రామానికి చెందిన 450 పైబడిప్రజలు అన్నగారి సేవలను వినియోగించుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో గ్రామస్తులు మరియు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించిన లీలా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జిహెచ్ఎంసి అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ను కలిసిన అమీన్పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి.





**అమీన్పూర్ డిసెంబర్ 29 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్పూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అమీన్పూర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఆఫీ సర్ ప్రదీప్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, రమేష్ యాదవ్, మన్నే రవీందర్, మున్న,మహేష్ గౌడ్, మహేష్, విజయ్, కృష్ణ గౌడ్, మల్లేష్, ఈశ్వర్ రెడ్డి, కృష? యాదవ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ప్రకాష్, ఆశాగారి లక్ష్మన్, వెంకట్, ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అండగా ఎమ్మెల్యే

**- జాతీయస్థాయి కోకో క్రీడలలో పాల్గొంటున్న తెలంగాణ జూనియర్ జట్టుకు సొంత నిధులచే ట్రాక్ సూట్ల పంపిణీ**





**పటాన్చెరు డిసెంబర్ 29 (మెదక్ టుడే)న్యూస్ ప్రతినిధి**

క్రీడాకారులకు అండగా నిలుస్తూ క్రీడలపై తనకున్న మమకారాన్ని చాటుకుంటున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. త్వరలో కరా?టక రాజధాని బెంగళూరు కేంద్రంగా జరగనున్న జాతీయస్థాయి కోకో జూనియర్స్ పోటీలకు హాజరవుతున్న తెలంగాణ జట్టుకు లక్ష రూపాయలు సొంత నిధులచే 30 ట్రాక్ సూట్లను అందించారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు ట్రాక్ సూట్లను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోకో జూనియర్స్ జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుండి మెరుగైన ప్రదర్శనలతో జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్చెరుని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

# అర్థవంతమైన లక్ష్యాలను సాధించాలి

**- యువతకు జేఎన్ యూ ప్రొఫెసర్ డాక్టర్ గుడవర్తి అజయ్ ఉద్బోధ**





**పటాన్చెరు డిసెంబర్ 29 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

నేటి తరం విద్యార్థులు అర్థవంతమైన లక్ష్యాలను సాధించాలని, సమాజానికి సృజనాత్మకంగా దోహదపడాలని న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్ యూ)లోని రాజకీయ అధ్యయనాల కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్, ప్రముఖ రాజకీయ సిద్ధాంతకర్త, విశ్లేషకుడు డాక్టర్ అజయ్ గుడవర్తి సూచించారు.గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని రాజకీయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'జెన్ జీ (నేటి యువత) %--% భారత ప్రజాస్వామ్య భవిష్యత్తు' అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ప్రజాస్వామ్యంలో జెన్ జీ యొక్క ప్రమేయంపై సూక్ష్మ అవగాహనను అందించారు. విలువలు, నీతి, రాజకీయ పద్ధతులలో వేగవంతమైన అంతర్గత మార్పులను డాక్టర్ అజయ్ ప్రముఖంగా ప్రస్తావించారు. జెన్ జీ రాడికల్ వ్యక్తిత్వం, సామాజిక ఉదాసీనతను ప్రదర్శిస్తున్నప్పటికీ, అది ఏకకాలంలో తక్కువ పక్షపాతంతో, మరింత సమ్మిళితంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సమకాలీన యువత నేతృత్వంలోని రాజకీయ ఉద్యమాలు ఎక్కువగా నాయకత్వం లేనివి, ఎపిసోడిక్ గా ఉన్నాయని, సామూహిక రాజకీయాల యొక్క సాంప్రదాయ భావనలను పునర్నిర్మించే సైద్ధాంతిక బోధన కంటే ఆదర్శప్రాయమైన చర్య ద్వారా నడపబడుతున్నాయని అన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..